క్లుప్తంగా

ఇంజినీర్లకు సన్మానం



ఇంజినీర్లను సన్మానిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

వేములవాడ: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పరస్కరించుకొని వేములవాడ పట్టణ ఇంజినీర్లను మై వేములవాడ ట్రస్ట్ ప్రతినిధులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఆలయ డీఈ రఘునందన్, ఇంజినీర్లను సన్మానించారు. గత 1239 రోజులుగా నిత్యన్న దానం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు ప్రతినిధి మధు మహేశ్ తెలిపారు.

అన్నపూర్ణ ప్రాజెక్టులో 3.13 టీఎంసీల నీరు



ఇల్లంతకుంట: మండలంలోని అనంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్టులోకి మధ్యమానేరు నుంచి 6,400 క్యూసెక్కుల నీరు వస్తుంది. అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ ప్రాజెక్టుకు 3,300 క్యూసెక్కుల వెళ్తోంది. అన్నపూర్ణ ప్రాజెక్టులో ప్రస్తుతం 3.13 టీఎంసీల నీరు ఉంది.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

కోనరావుపేట: మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ నుంచి ప్రధాన రహదారి వరకు సీసీరోడ్డు పనులను డీసీసీ నాయకులు చందనగిరి గోపాల్, మాజీ ఎంపీటీసీ దేవరకొండ నర్సింహచారి ఆదివారం ప్రారంభించారు. ఆదర్శపాఠశాలకు వెళ్లే దారి బురదమయంగా మారింది. వర్షాకాలంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు తెలపగా ఉపాధిహామీ నుంచి రూ.7లక్షలు మంజూరుకాగా రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో అబ్బసాని శంకర్‌గౌడ్, మాందాల శ్రీని వాస్, గొట్టె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అడవిపందుల దాడిలో పత్తి పంట ధ్వంసం



కోనరావుపేట: అడవిపందుల దాడిలో పత్తిపంట ధ్వంసమైంది. మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన మోకెడ కిష్టస్వామి రెండెకరాల్లో పత్తిపంట సాగు చేస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున అడవిపందులు పంట మొత్తం ధ్వంసం చేశాయి. అధికారులు తనను ఆదుకోవాలని కిష్టస్వామి కోరుతున్నాడు.

ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్‌లో గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపినవారికి బహుమతులు ప్రదానం చేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ అందె సుభాష్, మాజీ ఉపసర్పంచ్ ఉపేందర్‌గౌడ్, కమిటీ నిర్వాహకులు బుర్ర ధీరజ్, కృష్ణ, అక్షిత్, శివసాయి పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో వంతెనకు మరమ్మతు



మరమ్మతు పనులు చేయిస్తున్న ఆనందం

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్ల–నిమ్మపల్లి గ్రామాల మధ్య మూలవాగుపై ఉన్న వంతెన ఇటీవల భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు కొమ్ము ఆనందం తన సొంత ఖర్చులు రూ.30వేలతో వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాడు. జేసీబీతో మట్టిని పోయించి రాకపోకలను పునరుద్ధరించాడు. ఈ సందర్భంగా ఆనందంను గ్రామస్తులు అభినందించారు.

అసంపూర్తి.. నిరుపయోగం



రోడ్డుపైనే కూరగాయలు విక్రయిస్తున్న మహిళలు



శామకుంటలో వినియోగంలో లేని కూరగాయల మార్కెట్

- అందుబాటులోకి రాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు
- ఒకటి పూర్తయినా ఆసక్తి చూపని రైతులు
- రోడ్లపైనే కూరగాయల విక్రయాలు

వేములవాడరూరల్: ప్రజల అవసరం కోసం ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను నిర్మించినప్పటికీ అవి ఉపయోగం లేకపోవడంతో రైతులు రోడ్లపైనే కూరగాయలు విక్రయిస్తున్నారు. రోజురోజుకూ పట్టణ జనాభా పెరగడంతో ప్రభుత్వం పట్టణంలో రెండు వెజిటేబుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను నిర్మించారు. వేములవాడ వ్యవసాయ మార్కెట్ యార్డులో సుమారు రూ.4కోట్ల 50లక్షలతో 2022 మార్చి 5న పనులు ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు ఇంకా పనులు పూర్తికాలేదు. పట్టణంలోని శామకుంటలో రూ.2కోట్ల 71 లక్షలతో 2019 జూన్ 14న భవనం ప్రారంభించారు. ఈ రెండు మార్కెట్లు రైతులకు అందుబాటులో ఉన్నా వాటిని వినియోగించకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. వేములవాడ పట్టణ ప్రజలతో పాటు బోయినపల్లి, చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, వేములవాడరూరల్, అర్బన్ మండలాల నుంచి నిత్యం రైతులు ఇక్కడికి వస్తున్నారు. ఇక్కడికి వచ్చే రైతుల కోసం మున్సిపల్ శాఖ అధికారులు ప్రత్యేకంగా రెండు ప్రాంతాల్లో గుర్తించి ఈ మార్కెట్లను నిర్మాణం చేపట్టారు. అయినా నిర్మించిన మార్కెట్‌లో ఇప్పటివరకు రైతులు విక్రయాలు జరిపిన దాఖలాలు లేవు. వ్యవసాయ మార్కెట్‌యార్డులో నిర్మించిన మార్కెట్ ఇప్పటివరకు పూర్తికాకపోవడంతో అక్కడ ఎలాంటి విక్రయాలు జరగడం లేదు. శామకుంటలో నిర్మించిన మార్కెట్ పూర్తయినా అక్కడ రైతులు విక్రయించుకునేందుకు ముందుకురావడం లేదు. మున్సిపల్ నుంచి రెండుసార్లు రైతులు నూతన మార్కెట్‌లో విక్రయించుకోవాలని సూచించినా రైతుల నుంచి స్పందన లేదు. అక్కడ విక్రయిస్తే వ్యాపారాలు జరగవన్న అభిప్రాయంతో ప్రధాన రోడ్డు పక్కన విక్రయాలు జరుపుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



రైతులనుంచి తైబజార్ పేరుతో మున్సిపల్ శాఖ అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారు. కానీ ఇక్కడ రైతులకు మాత్రం కూరగాయలు విక్రయించేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చాలా ఇబ్బంది పడుతున్నారు.

– బుర్ర లచ్చయ్య, రైతు, కాశాయపల్లి

పట్టించుకుంటలేరు



వేములవాడ పట్టణానికి ఇతర మండలాల నుంచి రైతులు వస్తుంటారు. కానీ ఇక్కడ ఎలాంటి వసతులు లేవు. వేములవాడ పట్టణంలో రోడ్డు పక్కన విక్రయాలు జరుపుతున్నాం. ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నాం. ఈ విషయంపై అధికారులు దృష్టిసారించాలి.

– రాజు, రైతు, స్తంభంపల్లి

రైతులు ఆసక్తి చూపడం లేదు



నూతనంగా నిర్మించిన మార్కెట్‌లో కూరగాయలు విక్రయాలు జరిపేందుకు రైతులు ముందుకురావడం లేదు. వారినుంచి నాలుగు దరఖాస్తులు మాత్రమే వచ్చా యి. ఇక్కడ విక్రయించేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. మరోసారి నోటిఫికేషన్ జారీచేస్తాం.

– సంపత్‌రెడ్డి, కమిషనర్, వేములవాడ

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం



గంభీరావుపేట: సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును తాము వ్యతిరేకిస్తున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కో–కన్వీనర్ జక్కుల యాదగిరి పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కమిటీని ఆదివారం స్థానిక గాయత్రీ ఫంక్షన్‌హాల్‌లో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గన్నె నాగరాజు, ఉపాధ్యక్షులుగా దోసల ఉపేంద్ర, అంబటి ఎల్లయ్య, గొర్రె కిశోర్, సీరటి ఎల్లం, ప్రధాన కార్యదర్శిగా జక్కుల నవీన్, కరిక బాబు, ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా బండ విష్ణు, దోసల శంకర్, సుదర్శన్, రత్నాకర్, కార్యవర్గ సభ్యులుగా సత్యం, స్వామి, నారాయణ, దేవరాజు, నల్ల రాజ్‌కుమార్, ఎగదండి రవి, లింగం, మేడ భాస్కర్, విక్రం గాంధీ, సలహాదారులుగా బార ధన్‌రాజ్, భూదయ్య, దోమకొండ సురేందర్, భూంపెల్లి హన్మండ్లు ఎన్నికయ్యారు. జిల్లా బాధ్యులు బండరాజు, స్వామి, మల్యాల రాజవీర్, రాజు, బండ రమేశ్ పాల్గొన్నారు.

నేడు వినాయక నిమజ్జనం

వేములవాడరూరల్: తొమ్మిదిరోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథుడు సోమవారం నిమజ్జనానికి సిద్ధమయ్యాడు. వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాల్లో దాదాపు 33 వినాయకులను నేడు నిమజ్జనం చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసేందుకు ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఇప్పటికే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు.

లంబోదరుడికి ప్రత్యేక పూజలు



వేములవాడ: భగవంతరావునగర్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సిరిసిల్ల టౌన్: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కళ

సిరిసిల్లటౌన్/వేములవాడ/గంభీరావుపేట/రుద్రంగి/కోనరావుపేట/ముస్తాబాద్/చందుర్తి: సిరిసిల్లలో గణేశ్ నవరాత్రోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా వినాయక మండపాల్లో ప్రత్యేకపూజలు, అన్నదానాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పట్టణ ప్రముఖులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. వేములవాడలోని భగవంతరావునగర్‌లో గణేశ్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడిని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. మండప నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. తెలంగాణ చౌక్‌లో వినాయక మండపంలో నాయకులు మాడిశెట్టి కృపాల్‌తో కలిసి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని ఆయా మండపాల్లో మహిళలు సామూహిక కుంకుమ పూజలుచేశారు. రుద్రంగి మండలకేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర యూత్ వినాయక మండపం వద్ద కుంకుమపూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కోనరావుపేట మండలకేంద్రంలోని ఆర్‌ఆర్‌యూత్, యాదవ సంఘం ఆధ్వర్యంలో, కనగర్తిలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ముస్తాబాద్‌లో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గణేశుడికి 108 రకాల నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రుద్రంగిలోని మహాలక్ష్మి కాలనీలో గంగపుత్ర మహాలక్ష్మి గణేశ్ మండపం వద్ద మహిళా భక్తులు 108 రకాల నైవేద్యాల ప్రసాదాలను గణపయ్యకు సమర్పించారు. చందుర్తి మండలంలోని మల్యాల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలోని వినాయక మండపంలో కుంకుమపూజలు నిర్వహించి అన్నదానం చేశారు. బోయినపల్లి మండలంలోని కోరెం, అనంతపల్లి, వెంకట్రావుపల్లి, మాన్వాడ, కొదురుపాక, బోయినపల్లి, తడగొండ, నీలోజిపల్లి, విలాసాగర్, మల్లాపూర్ తదితర గ్రామాల్లో కుంకుమ పూజలు, అన్నదానాలు చేశారు.



రుద్రంగిలోని మహాలక్ష్మి గంగపుత్ర వినాయక మండపం వద్ద దీపాలంకరణ



గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేటలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



చందుర్తి : మల్యాలలో మహిళల కుంకుమ పూజలు



ముస్తాబాద్‌లో గణనాథుడికి సమర్పించిన 108 రకాల నైవేద్యాలు



బోయినపల్లి: తడగొండలో 66 రకాల నైవేద్యాలు



కోనరావుపేటలో పూజలు చేస్తున్న నాయకులు

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గం

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ కౌండిన్య గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉయ్యాల బాలాజీ, ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నవీన్, కోశాధికారిగా చింతలకోటి మహేశ్, ప్రధాన కార్యదర్శిగా నాగుల ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా ఉయ్యాల బాలరాజు, క్యావర్గ సభ్యులుగా నాగుల పర్శరాములు, రంగు నరేశ్, బొడిగ నవీన్, చింతలకోటి పర్శరాములు, మధు, కాసారపు మహేశ్వర్దన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసులు

ఇల్లంతకుంట: మండలంలో సోమవారం వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ఏర్పాట్లను ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సిబ్బందితో ఆదివారం పరిశీలించారు. వాహనాలు ఎర్రకుంట చెరువు ప్రాంతంలోకి వచ్చేలా ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఉన్నారు.

వీర్నపల్లి: గణేశ్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై ఎల్లయ్యగౌడ్ అన్నారు. ఆదివారం నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో గణేశ్ శోభాయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలన్నారు. అనంతరం గ్రామాల్లో నిమజ్జన జరిగే పలు చెరువులను పరిశీలించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

రుద్రంగి: గణేశ్ నిమజ్జన వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. డీజేలు ఏర్పాటు చేస్తే సీజ్ చేస్తామని, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో నీటి వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలను నీటి వద్దకు తీసుకువెళ్లవద్దని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు.



కోనరావుపేట: మండలంలోని కొండాపూర్ నుంచి నిమ్మపల్లికి వెళ్లే దారిలో రోడ్డును అడ్డంగా తవ్వడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా మరమ్మతులు చేపట్టాలి.

– ఎండీ అజీంపాషా, నిమ్మపలి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : శాంతయ్య, డీఈ, ఆర్‌అండ్‌బీ ఫోన్ నెంబర్ : 9440818424

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

టీపీసీసీ అధ్యక్షుడికి రాజన్న ప్రసాదం



ప్రసాదం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఆదివారం రాజన్న ప్రసాదాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పరిసరాల శుభ్రతపై కళాజాత

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని కార్మికవాడల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తడి, పొడిచెత్త, పరిసరాల పరిసరాల శుభ్రతపై కళాజాత నిర్వహించారు. సారథి బృందం లీడర్ ఎడ్మల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆటపాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు శ్రీరాముల రాంచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శరాములు, వంతడ్పుల గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	19	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	01	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	06	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	10	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	11	448
పార్వతీపురం స్పెషల్	03	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- కేటీఆర్ పరామర్శ హాస్యాస్పదం
- కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్



మాట్లాడుతున్న చొప్పదండి ప్రకాశ్

సిరిసిల్లటౌన్: కౌశిక్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ అధినేతలైన కేసీఆర్, కేటీఆర్‌లు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ కోరారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మహిళలను కించపరిచేలా మాట్లాడిన కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి కేటీఆర్ వెనకేసుకు రావడం శోచనీయమన్నారు. కేటీఆర్ సైతం పలు సందర్భాల్లో ముఖ్యమంత్రిపై ఇష్టానుసారంగా మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. టీపీసీసీ సభ్యుడు నాగుల సత్యనారాయణగౌడ్, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాయకులు గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, యెల్లె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గణనాథుల నిమజ్జనం



శోభాయాత్రలో విద్యార్థినుల నృత్యాలు

సిరిసిల్లటౌన్: వినాయక నిమజ్జన ఉత్సవాన్ని ఆదివారం జిల్లాకేంద్రంలో భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. పలు కాలనీల్లోని కొన్ని వినాయకులను శోభాయాత్రగా తీసుకెళ్లి మానేరు వాగులో నిమజ్జనంచేశారు. మహిళలు, విద్యార్థులు ఆటపాటలు, కోలాటంతో నిమజ్జన యాత్రలో పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట, లింగంపల్లి గ్రామాల్లో వినాయకుని నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో జరిపారు. తొమ్మిది రోజుల్లో ఈ గ్రామాల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. గ్రామంలో ఉన్న పలు వినాయకులను మూలవాగులో నిమజ్జనం చేశారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

చందుర్తి: పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి కొక్కుల దేవేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో సభ్యత్వ నమోదు నిర్వహించగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పోంచెట్టి రాకేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట గంగాధర్, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జిలు సిర్రం తిరుపతి, పెరుక గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదును పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు మండలాధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నివాళి

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం దుమాలకు చెందిన బద్దిపడిగె నారాయణరెడ్డి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండలశాఖ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు రాంరెడ్డి, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.